# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

రాత్రి పదిన్నరయింది. భోజనాలు ముగించుకుని నిద్రకు ఉపక్రమిస్తుండగా ఫోన్ మోగింది.

"అబ్బ... అర్ధరాత్రి మద్దెలదరువన్నట్లు ఏ గాడిదకొడుకు ఇప్పుడు ఫోన్ చేసాడు? బుద్ధి ఉండక్కర్లా? చూడు సుందూ'' అన్నాను బద్ధకంగా.

+"అప్పులవాళ్లెవరైనా ఉన్నారా మీకు?'' అనుమానంగా అడిగింది సుందరి.

"దేనికి?''

"ఈ వేళప్పుడైతే ఖచ్చితంగా దొరుకుతారని ఫోన్ చేస్తారు?''

"నాకటువంటివారెవరూ లేరులే. భయపడకుండా చూడు''

"ఏం చెప్పమంటారు?''

"ఉన్నాననే చెప్పు. నాకేం భయం? ధైర్యంగా ఉండాలోయ్ ఎప్పుడూ.''

## అపాయంలో ఉపాయం



**- ఇలపావులూరి మురళీమోహనరావు**

సుందరి ఫోనెత్తింది.

"హి..హి..హి.. మీరా మామయ్యగారూ! ఉన్నారు... పిలుస్తాను" రిసీవర్ పక్కనపెట్టి "మీకేనండి. మీ బాబాయిగారు. రండి" అన్నది.

గుండె ఝల్లుమంది నాకు.

"బాబాయా? చచ్చాంపో. ఏదైనా కొత్త కవిత రాసాడో ఏం పాడో? లేనని చెప్పాల్సింది. కనీసం స్నానం చేస్తున్నాడు ఓ గంట తరువాత చెయ్యమని చెప్పాల్సింది" అన్నాను కోపంగా.

"బాగుంది. ఇప్పుడా స్నానం? మీరేగా ఉన్నానని చెప్పమంది."

"మరెవరో అనుకుని అలా అన్నాను. బాబాయి అనుకున్నట్లయితే అసలు ఇండియాలోనే లేడని చెప్పమని చెప్పేవాడిని."

"ఇది మరీ బాగుంది. మీ బాబాయితో మాట్లాడడానికి భయమేముంది? ఆయనేమైనా పులా? సింహమా?"

"పులో, సింహమో అయితే అంత భయపడాల్సిన పనేలేదు. ఆయన కవి. నీకు తెలియదు. కవులు, కరెంటుతీగలు ఒకటే. అంటుకుంటే వదలరు. కరెంటు తీగలు ఒక నిముషంపాటు శరీరానికి షాకిచ్చి ప్రాణాలు తీసేస్తాయి. ఈ కవులైతే పోలీసువారి దెబ్బల్లా శరీరం మీద గాయం కనబడకుండా నరాలను పిండేస్తారు" అన్నాను లేస్తూ.

పెద్దగా నవ్వింది సుందరి.

"హలో...బాబాయ్. ఏంటి ఇప్పుడు ఫోన్ చేసావు?" అన్నాను.

"ఏంటిరా ఇంత లేటు?" అడిగాడు బాబాయ్.

"సారీ బాబాయ్. ఇప్పుడే కనుకుపట్టింది. ఏంటి సంగతి? పిన్నికేమైనా బీపీ డౌనైందా మళ్లీ?" అడిగాను.

"అబ్బే అదేంలేదురా. బియ్యం బస్తాలా వుంది. రేపు సాయంత్రం ఓ ఫంక్షనుంది. నువ్వూ అమ్మాయి ఫ్రీయేనా?" అడిగాడు బాబాయ్.

"ఫంక్షనా? ఎక్కడ?"

"చెబుతారా? రేపు మీరు ఉభయులూ ఫ్రీయేనా?"

ఫంక్షన్ అనగానే నాకు హుషారొచ్చింది. రిసీవర్ మీద చెయ్యి అడ్డం పెట్టి "రేపేదో ఫంక్షనట. మీరు ఫ్రీయేనా అని అడుగుతున్నాడు. ఏం చెప్పమంటావ్?" అడిగాను సుందరిని.

సుందరి కూడా సంతోషంగా "మనకేం పనుంది? ఫ్రీయే అని చెప్పండి" అన్నది గట్టిగా.

"ఆ.. ఏం పన్లేదు. ఫ్రీయే" అన్నాను.

"హమ్మయ్య బ్రతికించారు. ధూంధాం సాహితీ సమాఖ్య అనేది ఒకటుందట. రేపు సెంట్రల్ లైబ్రరీలో వాళ్లేదో పుస్తకావిష్కరణ సభ పెట్టారట. నన్ను పుస్తక పరిచయకర్తగా ఆహ్వానించారు. అంటే కవిగా నాకు అంతో ఇంతో గుర్తింపు లభించిందన్నమాట. అయితే వక్తగా ఉండాలంటే కనీసం నాతోపాటు మరో నలుగురినైనా శ్రోతలుగా తీసుకురావాలిట. రాకరాక ఒక్క ఛాన్సు వచ్చింది. రేపు సాయంత్రం మీరు తప్పకుండా రావాల్రా" అన్నాడు బాబాయ్.

నా కళ్ళు ఎర్రబడ్డాయి. "ఏదో ఫంక్షనన్నావు?" అన్నాను కోపాన్ని నిగ్రహించుకుంటూ.

"అదేరా. బుక్ రిలీజింగ్ ఫంక్షన్. తప్పకుండా రావాలి"

"బాబాయ్! ఎందుకలాంటివి ఒప్పుకుంటావ్? నువ్వు ముక్కుసూటి మనిషివి. ఇటువంటి సభలలో మాట్లాడాలంటే ఎంతో లౌక్యం ఉండాలి. కంద పద్యానికి గణాలేంటో కూడా తెలియనివాడిని కాళిదాసు అని పొగడాలి. ఊరూలేరూలేని కరపత్రంలాంటి పత్రికలో మూడు పాదాల హైకూను రాసినవాడిని మహాకవి అనకపోతే వాడు తేలు కుట్టినట్లు గింజుకుంటాడు. ఇరవై పేజీలు కూడా లేని రెండు పాకెట్ సైజు పుస్తకాలు వేసుకున్నవాడిని శతాధిక గ్రంథకర్త అనకపోతే వాడు చర్మం వలుస్తాడు. ఎందుకొచ్చిన పీడ ఇది?" అన్నాను విసుగ్గా.

"ఏదో ఒకట్లేరా? మనకు కావాల్సింది మన పేరు, ఫొటో పేపర్లో పడడం. మీరు రెడీగా ఉండండి. నాలుగు గంటలకల్లా మీ ఇంటికొస్తాను" ఫోన్ పెట్టేసాడు బాబాయ్.

నాకు మండిపోయింది.

"మా బాబాయ్‌వన్నీ చావు తెలివితేటలే. మళ్లీ మనలను ఇరికించాడు" అన్నాను పళ్లు పటపట కొరుకుతూ.

"ఏమైందండీ. ఏదో సోది మాట్లాడుతున్నారు. ఇంతకూ ఫంక్షనేంటి? ఏం పట్టుచీర కట్టుకోమంటారు? మొన్న కొన్న స్వాతిహారం వేసుకోవచ్చా?" ఆత్రంగా అడిగింది సుందరి.

"నా తోలు వలిచి నీ వంటికి చుట్టుకో. నా పేగులుతీసి మెడనిండా వేసుకో" అరిచాను కోపంగా.

అయోమయంగా చూసింది సుందరి.

## ఆనందాతిశయం



సృష్టిలో ఎంతో మధురమైనది మాతృత్వం. సినిమాల్లో ఎన్నిసార్లు తల్లిగా నటించినా నిత్యజీవితంలో అది నిజమైనప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. ఇప్పుడు సోనాలీబెంద్రే తల్లయ్యాక తనకి చాలా ఆనందంగా ఉందంటోంది. ముంబైలోని బ్రీచ్‌కాండీ ఆస్పత్రిలో ఓ బాబుకి జన్మనిచ్చిన సోనాలీబెంద్రే పక్కనే భర్త గోల్డీబెహెల్ కూడా ఉండడం ఎంతో ఆనందాన్నిచ్చిందంటోంది. అన్నట్టు ఈ బాబుని చూడడానికి వచ్చిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా? అభిషేక్‌బచ్చన్. మొత్తానికి మంచి హిట్ సినిమాలా ఉంది ఆమె వైవాహిక జీవితం.



"మీరు ఫ్రీయా అని పదిసార్లు అడిగి మేం ఫ్రీయే అని మన నోటితోనే చెప్పించాడు. బుక్ రిలీజింగ్ ఫంక్షన్ అంటే మాకు వేరే పనులున్నాయని చెబుతామని ఒట్టి ఫంక్షన్ అన్నాడు. అన్నీ అంకమ్మ తెలివితేటలు" అన్నాను.

"బుక్ రిలీజింగ్ ఫంక్షనా? ఫంక్షన్ అంటే ఏదైనా నోమో, వ్రతమో చేసుకుని భోజనాలకు పిలుస్తున్నాడేమో అనుకున్నా. ఈ దరిద్రపు ఫంక్షనా?" సుందరి ముఖం కూడా ఎరుపెక్కింది.

"ఏం చేస్తాం. ఎంత తెలివిగలవారైనా ఒక్కోసారి మోసపోక తప్పదు. అయినా ఎవడో గొట్టంగాడు పుస్తకావిష్కరణ చేసుకుంటే మనమెందుకు మధ్యలో? వాడేమైనా నాకు తమ్ముడా? మీకు బావమరిదా?"

"అదే నాకు మండిపోతున్నది. విషయం డొంక తిరుగుడుగా చెప్పి బుట్టలో వేసాడు. నరికి పోగులుపెట్టినా పాపంలేదు."

"సర్లే. ఇక నిద్రపొండి. మీకు ఆవేశం ఎక్కువయ్యేకొద్దీ బూతులు వస్తాయి. చుట్టుప్రక్కలవాళ్ళు విన్నారంటే మనమేమైనా కొట్టుకు ఛస్తున్నామేమో అనుకుని ఊరంతా చాటింపు వేస్తారు."

"ఇంకేం నిద్ర? అదెప్పుడో ఎగిరిపోయింది. ఈ రాత్రికిక జాగరణే" అన్నాను పుస్తకాన్ని విసిరికొడుతూ.

***

నాకు 'నా' అనేవారంతా ఎక్కడో వందల మైళ్ల దూరంలో మారుమూల గ్రామాలలో చచ్చారు.

ఫోన్ చేసి ఎమర్జెంటుగా రమ్మని పిలిస్తే మూడురోజుల తరువాత వచ్చే రకం.

దాంతో ఇంత మహానగరంలో దగ్గరగా ఉండేవాడు కావడంతో బాబాయి కవిత్వాగడాలను చచ్చినట్లు సహించవలసి వస్తున్నది. దానికి తోడు మహా పిసినారితనం.

ఎక్కడికైనా ఆయనతో కలసి వెళ్లామంటే ఆముదమే. పదివేలు పెన్షన్ పుచ్చుకుంటున్నా నయాపైసా ఖర్చు పెట్టడు. జేబులో ఎప్పుడూ వెయ్యి రూపాయల నోటు పెట్టుకుంటాడు.

ఐదురూపాయలు, పదిరూపాయలు ఖర్చయ్యే చోట తాను తెగ ఖర్చు పెట్టేవాడిలా ఫోజు కొడుతూ వెయ్యి రూపాయల నోటు తీసి గాలిలో ఊపుతాడు. అవతలివాడు చిల్లర లేదనడం, దాంతో నేనిస్తాననడం. మనసులో ఎంత తిట్టుకున్నా పెద్దవాడిని పైకి ఏమనగలం? దానికితోడు సమయం సందర్భం లేకుండా ఇంటికొచ్చి మరీ కవితాగానాలు!

***

సాయంత్రం నాలుగు గంటలకు ఠంచనుగా వచ్చాడు.

"ఏరా రెడీ అయ్యారా? అవతల మళ్లీ సీట్లు దొరకవు మీకు. త్వరగా పదండి" అన్నాడు వస్తూనే.

"మాకంటున్నావు. మరి నీకు దొరుకుతుందా సీటు?" అన్నాను.

"నేను వక్తను కదురా. నాకు వేదిక మీద రిజర్వు చేస్తారు."

"పో బాబాయ్... ఇంతకుముందు ఎన్ని మీటింగులు చూడలేదు. నువ్వు మాత్రం జాగ్రత్తగా మాట్లాడు. శ్రోతల ముఖాలు గమనిస్తూ వాళ్ల హావభావాలను చూస్తూ మాట్లాడు. విసుగు ప్రదర్శిస్తే వెంటనే ఆపేయ్."

"నలభై సంవత్సరాలు ఏకధాటిగా వందలమందికి పాఠాలు చెప్పినవాడిని రా. ఈ మీటింగుల్లోని జనం నాకో లెక్కా డొక్కా? ఆటో మాట్లాడు" అన్నాడు.

సిటీ సెంట్రల్ లైబ్రరీ చేరగానే యథాప్రకారంగా వెయ్యి రూపాయల నోటు తీసాడు బాబాయ్. 'నోటివ్వండి చిల్లర తెస్తాను' అని వాడనడం, 'ముందు చిల్లరతే. తరువాత నోటిస్తాను' అని బాబాయ్ అరగంటసేపు వాదులాడుకున్నారు.

"ఎవరో ఒకరు ఇవ్వచ్చు కదా" అని దారినపోయే దానయ్య సలహా ఇవ్వడంతో సిగ్గుపడి నేనే చిల్లర తీసి ఇచ్చాను.

ఆటో వెళ్లిపోగానే ఇందాకటినుంచి మా వాదులాటలను దూరం నుంచి గమనిస్తున్న ఇద్దరు కుర్రాళ్లొచ్చారు.

"కొంపదీసి ఖండవల్లి కామేశ్వరం అంటే మీరేనా?" అడిగాడో కుర్రాడు.

"కొంపదియ్యడం ఎందుకు? నేనే ఖండవల్లి కామేశ్వరరావు కవిని. ఇంతకూ మీరెవరు?" అడిగాడు బాబాయి.

"మేమేనండి ఇవ్వాల్టి మీటింగ్ ఆర్గనైజర్లం. మొన్న మీతో ఫోనులో మాట్లాడింది మేమేనండీ. గొంతు విని గుర్తించాం" అన్నాడో కుర్రాడు.

"ఓహోహో అలాగా నన్ను వక్తగా పిలిచినందుకు సంతోషం. ఆడియన్స్ బాగా వచ్చారా?" అన్నాడు బాబాయ్.

ఇంతలో మరో ఆటో రివ్వున వస్తున్నది.


## తలనొప్పా!

కొంతమంది తరచూ తలనొప్పి అని బాధపడుతుంటారు. మరీ తీవ్రంగా ఉంటే మందులు వాడవచ్చు కానీ మామూలుగా అయితే కాసింత కాఫీ తాగితేనో, చూయింగ్‌గమ్ నమిలితేనో, కొద్దిసేపు యోగా చేస్తేనో తలనొప్పి చెయ్యి పెట్టి లాగేసినట్టు చటుక్కున మాయమవుతుందని చెబుతున్నారు డాక్టర్లు. ప్రయత్నించి చూడండి.

## అనుభవాలే పాఠాలు

గత జీవితం పట్ల ఆమెలో ఏ కోశానా చింత కనిపించదు. మరో పదేళ్ళు ఇదే వృత్తిలో కొనసాగుతానని ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. నళినీ జమేలా సెక్స్‌వర్కర్‌గా తన అనుభవాలను ఒక పుస్తకరూపంలోకి తీసుకొచ్చారు. 'సంఘం ఈ వృత్తిలో ఉన్నవాళ్లను చిన్నచూపు చూస్తోంది. వాళ్లందరిలోనూ ఆత్మవిశ్వాసాన్ని నింపడమే నా ధ్యేయం" అని చెప్పుకొచ్చారు. ఆమె ఒక హోటల్‌ను నిర్వహిస్తున్నారు. డాక్యుమెంటరీ ఒక దానిని రూపొందించారు. వీటన్నింటితోపాటు ఒక ఫీచర్ ఫిల్మ్ తీయాలనుకుంటున్నారు. దీనికోసం థాయిలాండ్‌లో శిక్షణ కూడా పొందారు. ఈ విజయాల పట్ల కుటుంబసభ్యుల స్పందన కోరినప్పుడు 'నాకు ఇద్దరు కుమార్తెలు. పెద్దమ్మాయి బహిరంగంగా నా గురించి మాట్లాడదు. కలుసుకోవడానికి ఇష్టపడదు. ఇక చిన్నమ్మాయి అంటారా! అన్నింటికి అదే తోడు. పుస్తకం విడుదల చేసినప్పుడు పక్కనే ఉంది' అంటూ ఆమె సంతోషంగా మనసు విప్పారు నళిని నిండైన ఆత్మవిశ్వాసంతో.

-శ్రీ సాయిపల్లవి



"సరే సరే మీరు లోపలకు వెళ్లండి'' అని మాతో అని "రేయ్ పద. ఆ ఆటోలో మరో వక్త వస్తున్నాడు. ఇక్కడుంటే ఆటో కిరాయి మనచేత ఇప్పి స్తాడు. ఆ ఆటో వెళ్లిపోయేవరకు ఆ స్తంభం చాటున దాక్కుందాం పద'' పక్క కుర్రాడితో అన్నాడతను.

ఇద్దరూ దూరంగా పారిపోయారు.

"మరీ చోద్యంగా ఉంది బాబాయ్. ఆ కార్యకర్తలతో అసలు పరిచయమే లేదా నీకు?'' ఆశ్చర్యంగా అన్నాను.

ఏం చెప్పాలో తెలియక తొట్రుపడ్డాడు బాబాయ్.


"పరిచయమైతే ఉందిరా. ఎప్పుడో నలభై సంవత్సరాలక్రితం అద్దంకిలోని రామయ్య పంతులు బడిలో నేను టీచరుగా పని చేస్తున్నప్పుడు నా దగ్గర ఒకటో క్లాసు చదివారట. ఆ పరిచయంతో పిలిచారు'' అన్నాడు.

ఆ ఇద్దరు కుర్రాళ్లు లైబ్రరీకి వస్తున్న ప్రతివారికీ అడ్డం పడి మీటింగుకు రమ్మని పిలుస్తున్నారు.



## ధీమా ఉంటుందా?

మతిపోగొట్టే అందంతో అందర్నీ ఆకట్టుకున్న రంభ ఇతర భాషా చిత్రాల్లో అంతగా రాణించలేకపోయింది. కొత్త హీరో శరత్ సరసన ఆమె నటిస్తూ మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. 'కెరీర్‌లో బ్రేక్ వచ్చినా మళ్లీ మంచి చిత్రంలో నటించి జనాన్ని మెప్పిస్తే అందరి గుర్తింపు పొందవచ్చు. మునుపటి ఇమేజ్‌ని నిలబెట్టుకోవచ్చు' అంటోంది హాయ లొలికించే అందాలరంభ. ఈ కొత్తచిత్రంలో కొత్త హీరో సరసన నటించడం వల్ల తన ఇమేజ్‌కి వచ్చిన ధోకా ఏమీ లేదంటోంది. ఈమెకున్న ధీమా చిత్రం తర్వాత నిలబడుతుందో లేదో చూడాలి మరి!




పది నిముషాలు కూర్చోమని బతిమాలుతున్నారు.

"పక్కనే ఓపెన్ ఆడిటోరియంలో బేబీ డాన్స్‌షో జరుగుతోందండీ. మా అమ్మాయి సినిమా పాటకు డాన్స్ చేస్తున్నది. మేం అటు వెళ్లాలి సారీ'' అని ఓ యువజంట కుర్రాళ్లకు చెప్పి అటు పరుగెత్తింది.

ఓ నలభై సంవత్సరాల వ్యక్తి మావద్దకొచ్చాడు. మాకు నమస్కరించి "సార్ నేను కవిని. మొన్ననే లక్ష్మీకటాక్షం అనే పద్య సంపుటి అచ్చు వేసాను. ఏభై రూపాయలే. ఒక్క కాపీ కొనండి సార్'' అన్నాడు ప్రపంచంలోని దీనత్వ మంతా తన ముఖంలోకి తెచ్చుకుని జోలెలోంచి ఒక పుస్తకం బయటకు తీస్తూ.

"మీరు కవులా! సంతోషం. నేనూ కవినే. ఈమధ్యనే ఆకలిమంటలు అనే కవితా సంకలనాన్ని అచ్చువేసాను. వెల వంద రూపాయలే అయినా అర్ధవెకి ఇస్తాను. ఒక్కటి తీసుకుంటారా?'' బ్యాగ్‌లోంచి పుస్తకం బయటకు తీసాడు బాబాయి.

"సారీ సార్. నా ఆకలి మంటల్ని తట్టుకోలేక ఇలా పుస్తకాలు అమ్ముకుం టున్నాను. మీరు కూడా నాలాగే ప్రయత్నించండి. కానీ దయచేసి నా వెనకే రావద్దు'' పారిపోయాడా కవి.

"ఒరేయ్ వెంకట్రావు! అమ్మాయేదిరా?'' హఠాత్తుగా అన్నాడు బాబాయ్.

అప్పటివరకూ నేనూ గమనించలేదు. సుందరి ఎక్కడా కనిపించలేదు. నాకు అనుమానం వచ్చి డాన్స్ ప్రోగ్రాం దగ్గరకు వెళ్లాను.

చొంగలు కార్చుకుంటూ డాన్స్ చూస్తున్న గుంపులో నిలబడి నోరు తెరు చుకుని చూస్తోంది.

ఆరు సంవత్సరాల పిల్ల 'మసక మసక చీకటిలో' అనే పాటకు వళ్లంతా వయ్యారాలు పోతూ డాన్స్ చేస్తున్నది.

చప్పట్లు మోగుతున్నాయి.

నాకు చాలా అసహ్యమేసింది.

ముక్కుపచ్చలారని పసిపిల్లలతో ఇలాంటి గంతులు వేయిస్తూ ఏదో ఘన కార్యం సాధించినట్లు మురిసిపోతున్న తల్లిదండ్రులను ఉప్పు పాతరేసినా పాపముంటుందా?

అతికష్టంమీద సుందరిని బయటకు లాక్కొచ్చాను. అప్పుడే మాసిన గడ్డం, మెడకు వేలాడుతున్న సంచి, అన్నం వాసన చూసి ఆరురోజులై వుంటుందన్న వదనంతో ఒక కుర్రాడొచ్చాడు.కార్యకర్తలు అతనిని బాబాయ్ దగ్గరకు తీసుకువచ్చారు.

"సార్.. ఇతనే ఈనాటి కావ్య రచయిత'' పరిచయం చేసారు.

"నమస్కారం సార్. నా పేరు అభినవ శ్రీనాథ లంబోదరశర్మ'' అన్నాడ తను వినయంగా.

"అభినవ శ్రీనాథ మీ ఇంటి పేరా?'' అడిగాడు బాబాయ్.

"కాదండీ. అది నా అభిమానులు సత్కరించి ఇచ్చిన బిరుదం'' చెప్పాడ తను నవ్వి.

"ఎన్ని కావ్యాలు రాసారు?'' అడిగాడు బాబాయ్.

"ఇదే తొలి ప్రసవమండీ. నార్మల్ డెలివరీకే పెళ్లిలో మామగారు పెట్టిన రెండు ఉంగరాలు, వెండి కంచం ఆహుతైపోయాయి. ఈ పుస్తకాన్ని అమ్ము కుని ఏవో నాలుగురాళ్ళు కళ్ల చూద్దామని ఆశ పడుతున్నాను. నా పుస్తకం గురించి నాలుగు మంచి ముక్కలు చెప్పండి. ఇతర వక్తలతో కూడా ఇదే విన్న వించుకుంటాను'' వెళ్లిపోయాడతను.

"కొత్త బిచ్చగాడు. ఏభై సంవత్సరాల నుంచీ కవిత్వాన్ని ఆపోశన పట్టిన నాకే గింగిరాలు తిరిగిపోయాయి. ఇహ ఉంగరాలు అమ్ముకుని పుస్తకం వేసిన వీడేం బాగుపడతాడు? చివరకు వీడికి మిగిలేది రాళ్లే?'' హేళనగా నవ్వాడు బాబాయి.

"మొదటి పుస్తకానికే మామగారిచ్చిన బంగారం అమ్ముకుంటే ఇక రెండో

పుస్తకానికి ఇంకేం అమ్ముతాడు? అయినా నాకు తెలియక అడుగుతాను ఆ కవితో నీకసలు పరిచయమేలేదు. అతని గురించి నువ్వేం మాట్లాడతావు'' అన్నాను ఆశ్చర్యంగా.

"మామగారిచ్చింది కాబట్టే తేలిగ్గా అమ్మేసాడు. అదే కష్టార్జితమైతే అమ్మేవాడా? వీడి ముఖానికి తోడు అభినవ శ్రీనాథ అనే బిరుదట. అసలు శ్రీనాథుడంటే ఎవరో కూడా వీడికి తెలిసుండదు. వీడి కవిత్వానికి అభిమానులు కూడానట...కండకావరం'' అక్కసుగా అన్నాడు బాబాయి.

"అదిసరే అతనితో నీకు పరిచయమే...''

"అర్థమైంది. పరిచయమెందుకు? నేనేమైనా వాడిని అప్పడుగుతున్నానా? వాడికేమైనా ఇవ్వబోతున్నానా? పుస్తకం చదివితే చాలు. అవునూ... టైం ఎనిమిది అయింది. ఇంతకూ ఈ వక్తలేరీ? కార్యకర్తలేరీ? అసలు ఈ కవి ఏడీ?'' దిక్కులు చూసాడు బాబాయి.

ఇద్దరు కార్యకర్తలొచ్చారు.

"సార్ పదిమంది వక్తలను పిలిస్తే ఇద్దరే వచ్చారు. రెండో వక్త ఇద్దరిని తీసుకొచ్చాడు. కానీ వాళ్లిద్దరూ ఆ డాన్స్ ప్రోగ్రామ్‌కు వెళ్లారు. మీతో వచ్చిన ఒక్కరే మన ఆడియన్స్. అతన్ని కూర్చోబెట్టి లాగిద్దాం'' అన్నారు.

"పది పులులున్న బోనులో ఒక్కడిని పడెయ్యడం అన్యాయం. నేనేం పాపం చేసాను. సభకు జనం రాకపోతే సభే జనం మధ్యకు వెళ్లాలి. నీ మీటింగు అయిపోగానే చెప్పు. నేనూ ఆ డాన్స్‌కు వెళ్తున్నాను'' చెప్పి సుందరితోసహా అటువైపు పారిపోయాను.

అక్కడ వేసిన ఐదువందల కుర్చీలు నిండిపోగా మరో వెయ్యి మంది నిలుచుని చూస్తున్నారు. థియేటర్లకెళ్లి సినిమాలు చూస్తుంటారు. ఇంట్లో ఇరవైనాలుగు గంటలూ అరవైనాలుగు ఛానెల్స్ చూస్తుంటారు. సీడీలు తెచ్చుకుని చూస్తుంటారు.

మళ్లీ ఇలా బజార్లో జరిగే డాన్సులను ఎగబడి చూస్తారు. అవతల ఒక కమ్మని సాహిత్య కార్యక్రమం జరుగుతుంటే కన్నెత్తి కూడా చూడరు. నిజానికి ఈ ప్రేక్షకులెవ్వరినీ ఎవ్వరూ ఆహ్వానించలేదు. అయినా ఎగబడుతున్నారు. అవతల వాళ్ళు పదినిముషాలసేపు కూర్చోమని బ్రతిమాలుతున్నా ఒక్కడూ రావడంలేదు.

ఏంటో ఈ జనం మెంటాలిటీ. వినోదమేతప్ప విజ్ఞానం అవసరంలేని దుర్మార్గపు కాలంలోకి ప్రవేశించాం.

ఇంతలో హఠాత్తుగా తెరపడింది.

ఒక గొంతు వినిపించింది.

"ప్రేక్షక మహాశయులారా! ఇంతసేపూ మీరు బాలల ఆటా పాటా చూసారు. పదినిముషాల తరువాత మళ్లీ కార్యక్రమాలు మొదలవుతాయి. ఈలోపల మీకో తమాషా హాస్య కార్యక్రమం చూపిస్తాం. చూచి ఆనందించండి. దీని తరువాత మూడు సంవత్సరాల వండర్‌బేబీ చేసే 'ఏస్కో కోకో కోలా, తీస్కో డ్రమ్ము సారా' డాన్స్ వుంటుంది'' అనగానే తెర తొలగింది.

నా ఆశ్చర్యానికి అంతేలేదు.

వేదికమీద బాబాయి, మరో వక్త, అభినవ శ్రీనాథుడు ఉన్నారు. బాబాయి శ్రీనాథుడి జోలెలోంచి రెండు పుస్తకాలు బయటకు లాగాడు. అందరికీ చూపిస్తూ "ఈ అభినవ శ్రీనాథుడు రాసిన చచ్చు కవితలు... క్షమించాలి చాటు కవితలు చదవండి'' అన్నాడు బాబాయి.

చప్పట్లు మోగిపోయాయి.

జనం విరగబడి నవ్వుతున్నారు.

యువ కవిగారు పెద్దగా నవ్వుతూ "నా పుస్తకాన్ని ఆవిష్కరించిన అంతర్జాతీయ కవి ఖండవల్లి వారికి ధన్యవాదాలు. ఈ రోజునుంచీ నా బాధ్యత పెరిగింది. చచ్చేంతవరకు కలాన్ని హలంగా వాడతాను. సాహితీ సేద్యం చేస్తాను. కవితల రాజనాలను పండిస్తాను. కుప్పలు పోస్తాను'' ఆవేశంగా మాట్లాడుతుండగా తెర పడింది.

జనమంతా చప్పట్లు కొట్టారు.

"మరేం చేస్తాంరా? కొండ మన దగ్గరకు రాకపోతే మనమే కొండ దగ్గరకు వెళ్లాలి. నేనే ఆ ఉపాయం చెప్పాను. ఆ ప్రోగ్రామ్ ఆర్గనైజర్స్‌కు వెయ్యి రూపాయలు ముట్టచెప్పి మేనేజ్ చేసాం. నా వాటాగా మూడువందలు ఇచ్చాను. అయితేనేం? అంతర్జాతీయ కవి అన్న పేరొచ్చింది నాకు'' అన్నాడు బాబాయి మురిసిపోతూ.

***

'వేలాది సాహితీ ప్రియుల మధ్య అభినవ శ్రీనాథ లంబోదరశర్మ కవి విరచిత 'ఆకలి దహిస్తున్నది' కావ్యావిష్కరణ జరిగింద'ని మర్నాడు పేపర్లలో వచ్చిన వార్తలు, ఫొటో చూసి నవ్వాలో ఏడవాలో తెలియలేదు నాకు.

✡

## అందంతో ఆనందం



తెలుగు సినిమాల్లో ఎప్పుడూ ఒకే రకం పాత్రలు బోర్ కొడతాయి. అందుకేనేమో స్నేహ ఎప్పుడూ కొత్తదనంతో కూడిన పాత్రలకే ఓకే చెబుతోంది. నాగార్జున హీరోగా నటిస్తున్న కొత్తచిత్రం భక్తరామదాసులో స్నేహ నటిస్తోంది. ఇంతకు ముందు ఈ చిత్రంలో నటించే అవకాశం వచ్చిన జ్యోతిక, కమలినీ ముఖర్జీలు నటించాల్సి ఉన్న ఇతర ప్రాజెక్టులు, కారణాల వల్ల వారు నో చెప్పడంతో ఇప్పుడీ పాత్ర స్నేహ అకౌంట్‌లోకి వచ్చి చేరింది. ఆమె తన అందంతో ఈ పాత్రకి ఎలాంటి పేరు తెస్తుందో చూడాలి మరి!

